# రేపే కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం

- మానేరు రివర్ ఫ్రంట్ జిల్లాకే తలమానికం
- రెండురోజులపాటు వేడుకలు
- ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

మానకొండూర్, జూన్ 19: అంతర్జాతీయ ప్రమాణాలతో కరీంనగర్‌లో నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సూడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు తెలిపారు. 21, 22 తేదీల్లో నిర్వహించనున్న వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ. 224 కోట్లతో సకల హంగులతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి దేశంలోనే మూడోది కావడం గర్వకారణమన్నారు. అదేవిధంగా రూ. 450 కోట్లతో చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తయితే రాబోయే రోజుల్లో కరీంనగర్ పర్యాటకంగా ఖ్యాతి గడిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల వెసులుబాటు కోసం కరీంనగర్–సదాశివపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ చేసిన కృషి విశేషమని కొనియాడారు. ఈనెల 21,22 తేదీల్లో రెండు రోజుల పాటు కేబుల్ బ్రిడ్జి వద్ద హైదరాబాద్‌కు చెందిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. బీ వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, మానకొండూర్, హుస్నాబాద్, చొప్పదండి ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సతీశ్‌బాబు, సుంకె రవిశంకర్, జడ్పీ చైర్ పర్సన్ విజయ హాజరుకానున్నారని చెప్పారు. వేడుకలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎరవేణి రామాంజనేయులు, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, బీఆర్ఎస్వీ నియోజక కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, అర్బీఎస్ మండల కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఉం డింటి శ్యాంసన్, దండబోయిన శేఖర్, కడారి ప్ర భాకర్, గంగుల రవి, వెంకటస్వామి, నెల్లి శంకర్, ఇస్కుల్ల అంజనేయులు, బొల్లం అనిల్ ఉన్నారు.



పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న మేయర్ సునీల్‌రావు

# కేటీఆర్ పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

- కరీంనగర్ మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, జూన్ 19: కరీంనగర్‌లో ఈనెల 21న రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్న సందర్భంగా నగరంలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలో మంత్రి పర్యటించే ప్రాంతాల్లో ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ చేపట్టే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు సంబంధించి చేపట్టాల్సినా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కార్యాలయంలో సాగుతున్న వివిధ పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, పోలీస్ అధికారులు విజయ్, శ్రీనివాస్‌రావు, నగరపాలక అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# తీగల వంతెన ప్రారంభానికి తరలిరండి

- మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అంకురార్పణ
- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శీనివాస్



మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్‌టౌన్, జూన్19: ఈనెల 21న కరీంనగర్‌లో పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ అంకురార్పణ చేయనున్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ వేడుకలకు హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సోమవారం పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ పట్టణం నుంచి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు వెయ్యి కోట్లతో కేబుల్ బ్రిడ్జిని నిర్మించారని చెప్పారు. ఈ వంతెన నిర్మాణంతో కరీంనగర్ నుంచి హుజూరాబాద్‌కు ఏడు కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. అలాగే కరీంనగర్‌లో సుమారు రూ. 100 కోట్లతో టీటీడీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, జడ్పీటీసీ బడిదం బక్కారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ బూసారపు బాపురావు, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారపల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, గనిశెట్టి ఉమామహేశ్వర్, తోట రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, మక్పపల్లి కుమార్‌యాదవ్, నాయకులు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి, బీఎస్ ఇమ్రాన్, కొండ్ర నరేశ్, తోగరు భిక్షపతి, శివ తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న ప్రవేశ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్–2023లో భాగంగా నాలుగో రోజు సోమవారం వివిధ క్రీడాంశాల్లో పరీక్షలు నిర్వహించామని కన్వీనర్ ఆచార్య రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సులో ప్రవేశానికి జరిగిన పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో మొత్తం 255లో పురుషులు–254, ఒక మహిళ హాజరయ్యారని చెప్పారు. ఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం వరప్రసాద్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాకర్స్ అసోసియేషన్ అభ్యర్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆచార్య జే ప్రభాకర్ రావు, డాక్టర్ వీ రమేశ్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గద్దె సత్యనారాయణ, పీడీ విజయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీ ప్రసాద్, కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ రావు, పీడీ హరిరాం, అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు సారంగపాణి పాల్గొన్నారు.

# పర్లపల్లి జీపీకి అవార్డు జిల్లాకే గర్వకారణం



- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- సర్పంచ్ భారతి, పాలకవర్గానికి అభినందన

పర్లపల్లి సర్పంచ్ భారతికి ఐఎస్‌వో సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్

కలెక్టరేట్/ తిమ్మాపూర్ జూన్ 19: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్లపల్లి గ్రామ పంచాయతీ రాష్ట్రస్థాయిలో ఉత్తమ జీపీగా ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ ఆర్ వీ కర్ణన్ కొనియాడారు. ఇటీవల నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అవార్డు అందుకున్న నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ మాదాడి భారతీ నర్సింహారెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు, గ్రామస్తులతో కలిసి సోమవారం కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కలెక్టర్ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, పర్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామపంచాయతీగా ఐఎస్‌వో 9001 సర్టిఫికెట్, లిక్విడ్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పరిశుభ్రత, పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన గ్రామంగా రికార్డు సృష్టించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు జిల్లాలోని అన్ని గ్రామాలకు పర్లపల్లి రోల్‌మోడల్‌గా మారిందన్నారు. సర్పంచ్, ఎం పీపీ, పాలకవర్గాన్ని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో సీపీ.సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోండి



కేక్ కట్ చేసి వినియోగదారుడికి తినిపిస్తున్న డిప్యూటీ ఆర్ఎం

తెలంగాణచౌక్,జూన్19: టీఎస్ ఆర్టీసీ వస్తు రవాణా సేవలను (లాజిస్టిక్స్) ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ రీజినల్ డిప్యూటీ ఆర్ఎం చందర్‌రావు పేర్కొన్నారు. ఈ సేవలు ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్టాండ్‌లోని లాజిస్టిక్స్ కార్యాలయంలో డిపో –1 మేనేజర్ ప్రణీత్‌తో కలిసి కేక్ కట్ చేసి వినియోదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తం గా ఆర్టీసీ లాజిసిక్స్ సేవలను కొనసాగుతున్నాయని తెలిపారు.పార్శదర్శంగా తక్కువ చార్జీలతో వస్తువులను రవాణా చేస్తున్నామన్నారు. బుకింగ్ చేసిన 24 గంటల్లోనే వస్తువులను వినియోగదారులకు డెలివరీ చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యా పార, విద్యా, సంస్థలు ప్రజలు ఆర్టీసీ అందిస్తున్న లాజిస్టిక్స్ సేవలను అదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

# హరితహారం దేశానికే ఆదర్శం

- 273 కోట్ల మొక్కలు నాటిన ఘనత తెలంగాణ సర్కారుదే
- రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెంపు
- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- హుజూరాబాద్‌లో హరితోత్సవం



పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో హరిత ప్రతిజ్ఞ చేస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్/హుజూరాబాద్ టౌన్, జూన్ 19 : హరితహారం కార్యక్రమం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌తో కలిసి విప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లలో రికార్డుస్థాయిలో 273 కోట్ల మొక్కలు నాటిన ఘనత సీఎం కేసీఆర్‌కు, తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హరితహారంతో రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని గుర్తు చేశారు. నూతన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలతో పచ్చదనం అభివృద్ధికి 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయించి మొక్కలు పెంచుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో నర్సరీతో పాటు పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు, పట్టణాల్లో 179 చోట్ల అర్బన్ పార్కులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హరితహారంతో ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా రెండుసార్లు గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి పట్టణం హరిత సిటీగా మారాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో భాగస్వాములై, విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్లు కే రమాదేవి, ఎం సుశీల, కే లావణ్య, టీ శ్రీనివాస్, టీ రాజేంద్రప్రసాద్, ఎం కుమార్ యాదవ్, వీ యాదగిరి నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరమేశ్, అధ్యాపకులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు ఈ సురేందర్‌రెడ్డి, టీ శివ, భిక్షపతి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసియా, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మున్సిపల్ ఏఈ సాంబరాజు, హెల్త్ అసిస్టెంట్ కిషన్‌రావు, శానిటరీ జవాన్లు, సీఎల్ఆర్పీలు, ఆర్పీలు పాల్గొన్నారు.